

మద్దూర్ మండలకేంద్రంలో నిర్వహించిన రోడ్‌షోలో ప్రసంగిస్తున్న మంత్రి హరీశ్‌రావు

- నరేందర్‌రెడ్డి గెలిస్తే.. సముచిత స్థానం కల్పిస్తాం..

## కాంగ్రెస్‌కు ఓటేస్తే..

# కష్టాలు గ్యారెంటీ

- రైతుబంధు ఖతం కావాలా ? కాంగ్రెస్ ఖతం కావాలా ?
- కాంగ్రెస్‌కు ఓటేస్తే 3 గంటల కరెంటుతో ముప్పతిప్పలే..
- రేవంత్ కొడంగల్‌కా నై.. కామారెడ్డికా నై..
- లీడర్లను కొనొచ్చు.. ఇక్కడి బిడ్డల ఆత్మగౌరవాన్ని కొనలేవు..
- మద్దూర్ రోడ్‌షోలో మంత్రి హరీశ్‌రావు

కొడంగల్/మద్దూర్, నవంబర్ 28 : సంక్షేమ పథకాలను నిరంతరాయంగా కొనసాగాలంటే కేసీఆరే సీఎం కావాలని, కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమైతమని మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూర్‌లో నిర్వహించిన రోడ్ షోలో మంత్రి పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ సీఎం అయ్యాకే సాధించుకున్న తెలంగాణలో సంక్షేమం, అభివృద్ధి జాతర కొనసాగుతుందన్నారు. కోట్లాది నిధులతో తెలంగాణ అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమేనని, 50 ఏండ్ల పాలనే అందుకు నిదర్శనమన్నారు. పదేండ్లు కొడంగల్ ఎమ్మెల్యేగా రేవంత్‌రెడ్డి ఉండి గుడి కట్టలేదు.. బడి కట్టలేదన్నారు. కాంగ్రెస్‌కు అభ్యర్థులే లేరని, రేవంత్ ఏవిధంగా సీఎం అవుతాడని ప్రశ్నించారు. కర్ణాటకలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతుబంధు ఖతం, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు ఖతం చేశారన్నారు. రేవంత్‌రెడ్డి వ్యవసాయానికి 3గంటల కరెంటు సరిపోతుందన్నాడని, నిజంగా సరిపోతుందా అని ప్రశ్నించారు. ఎవుసం తెలువని రేవంత్ కాబట్టే మూర్ఖంగా మాట్లాడుతున్నాడన్నారు. కర్ణాటకలో గతంలో 9 గంటల కరెంట్ ఉండగా ప్రస్తుతం 3, 4గంటలు మాత్రమే సరఫరా అవుతున్నదన్నారు. దాంతో కన్నడ ప్రజలు కాంగ్రెస్‌ను ఎందుకు గెలిపించుకున్నామా అని బాధపడుతున్నట్లు వివరించారు. కేసీఆర్ వచ్చాకే తండాలు జీపీలుగా మారాయని స్పష్టం చేశారు. 24గంటల కరెంటు, ఇంటింటికీ కృష్ణాజలాలు, కళ్యాణలక్ష్మి, కేసీఆర్ కిట్, రైతుబంధు, రైతుబీమాతో తెలంగాణ అన్నపూర్ణ రాష్ట్రంగా అవతరించిందన్నారు. కాంగ్రెస్ నాయకులకు క్లారిటీ లేదని, అధికారం కోసం నోటికొచ్చిన వాగ్దానాలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే పదేండ్లు వెనక్కి వెళ్తామన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల కాల్వ పనులతో కొడంగల్‌లో లక్షా49వేల ఎకరాలకు సాగునీరందే సమయం దగ్గర్లోనే ఉందన్నారు. కాంగ్రెస్‌ను తప్పించి అభివృద్ధిని సాధించుకుందామని పిలుపునిచ్చారు. పట్నం నరేందర్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపిస్తే మద్దూర్‌ను మున్సిపాలిటీగా మార్చి రోడ్డు వెడల్పుతోపాటు స్ట్రీట్ లైట్‌లతో సుందరీకరిస్తామని హామీ ఇచ్చారు. స్థానికంగా ఉద్యోగ అవకాశాలు కల్పించేలా దౌల్తాబాద్ ప్రాంతంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు, నియోజకవర్గంలో డివిజన్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తే సీఎం కేసీఆర్ కాళ్లు పట్టుకునైనా సరే కొడంగల్‌కు ప్రమోషన్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. కేసీఆర్ అంటే నమ్మకం.. విశ్వాసంగా పేర్కొంటూ కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్‌కు ఓటేసి అభివృద్ధిని అడ్డుకోవద్దని సూచించారు.

**హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ చరిత్ర సృష్టిస్తారు**

హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ చరిత్ర సృష్టిస్తారని మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే పట్నం ఐదేండ్లుగా ప్రజల మధ్య ఉంటూ కొడంగల్ అభివృద్ధికి పాటుపడినట్లు తెలిపారు. అందువల్లే ఏ గ్రామానికి వెళ్లినా ఎమ్మెల్యేకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.

**రూ.2వేలకోట్ల నిధులు మంజూరు**

గడిచిన ఐదేండ్లలో కొడంగల్ అభివృద్ధికి రూ.2వేల కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. అభ్యర్థి అందుబాటులో లేక నేడు కాంగ్రెస్ నాయకులు ఫొటోను చూపి ఓట్లు అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్‌కు ప్రజల్లోకి వెళ్లే దమ్ము ధైర్యం లేక నాయకులతో ప్రచారం చేయిస్తున్నట్లు తెలిపారు. గతంలో గెలిచి హైదరాబాద్‌కు పరిమితమై భూ కబ్జాలు, బ్లాక్‌మెయిల్ దండాలతో కోట్లు గడించి, నేటి ఎన్నికల్లో ప్రజా నాయకులను కొనుగోలు చేసి గెలవాలనే కుట్రలు పన్నుతున్నట్లు ఆరోపించారు. రేవంత్‌రెడ్డిపై పోటీ చేసేందుకు సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ అవసరం లేదని, దమ్ముంటే తనపై గెలవాలని సవాల్ విసిరారు. డిసెంబర్ 30తో కాంగ్రెస్ ఎన్నికల జాతర ముగుస్తుందని, రేవంత్ హైదరాబాద్‌కు పరిమితం కావడం ఖాయమని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ టికెట్లను రూ.10కోట్ల నుంచి రూ.50కోట్ల వరకు అమ్ముకోవడం వల్ల కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డికి రేటెంతరెడ్డి అని పేరు పెట్టారన్నారు. మరోసారి ఆశీర్వదిస్తే.. ఐదేండ్లు ప్రజలకు అందుబాటులో ఉండి, సేవకుడిలా పని చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ డైరెక్టర్ సలీం, మాజీ జెడ్పీటీసీ బాల్‌సింగ్, కోస్గి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వీరారెడ్డి, పీఏసీసీఎస్ చైర్మన్ జగదీశ్వర్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సీ.వెంకటయ్య, సర్పంచ్ అరుణతోపాటు బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



మిద్దె పైనుంచి మంత్రి ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న ప్రజలు

# అధికారం కోసం 'హస్తం' జిమ్మిక్కులు

- సంక్షేమంలో వనపర్తి ముందడుగు
- వచ్చే రోజుల్లో పరిశ్రమలపైనే దృష్టి
- ఆలోచించి ఓటు వేయండి
- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



రిటైర్డ్ ఏఎస్పీ సర్వేశ్వర్‌రెడ్డికి కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి

వనపర్తి , నవంబర్ 28 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు అబద్దపు వాగ్దానాలు చేస్తూ జిమ్మిక్కులు చేస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. ప్ర స్తుత ఎన్నికల్లో మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే వచ్చే రోజుల్లో పూర్తిగా వ్యవసాయ ఆధారిత పరిశ్రమలపైనే దృష్టిపెడతాని మంత్రి పేర్కొన్నారు. ఉన్నత విద్యావంతులకు నిలయమైన వనపర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి తన ఎన్నికల ఆఫిడవిట్‌లోనే 420కేసు పెండింగ్‌లో ఉందని తెలియజేయడంపై విజ్ఞులుగా ఆలోచించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో మంగళవారం నిర్వహించిన బీఆర్‌ఎస్ రోడ్‌షోలో మంత్రి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డితో కలి సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా, ఎమ్మెల్యేగా వచ్చిన అవకాశంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. వ్యవసాయరంగానికి అధిక ప్రాధాన్యత కల్పించడంతో నియోజకవర్గంలోని లక్షా25వేల ఎకరాలకు సాగునీరందించామన్నారు. సంక్షేమ పథకాలు, సాగునీటి రంగాన్ని అభివృద్ధి చేసుకున్న తరుణంలో వచ్చే రోజుల్లో పరిశ్రమల వైపు ముందడుగు వేస్తానని మంత్రి చెప్పారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను ఏర్పాటు చేయడంతో ఇక్కడ ఉన్న యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని, ఇప్పటికే పామాయిల్ పరిశ్రమ ఏర్పాటవుతుందని మంత్రి ఉదహరించారు. మరోసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే వచ్చే ఐదేండ్ల సమయాన్ని పూర్తిగా పరిశ్రమల ఏర్పాటుకే ప్రాధాన్యత నిస్తానన్నారు. జీవితంలో నిరుపేదలకు ఇబ్బందులు కల్గించే పనులు చేయలేదని, ముున్ముందు చేయబోనని మంత్రి పేర్కొన్నారు.

**40 ఏండ్లు నమ్మిన వ్యక్తికే కాంగ్రెస్ మోసం**

40 ఏండ్లపాటు కాంగ్రెస్‌కు నమ్మిన వ్యక్తి చిన్నారెడ్డినే కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మంత్రి విమర్శించారు. కొల్లాపూర్‌లో జరిగిన కాంగ్రెస్ ఎన్నికల సమా వేశంలో వనపర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చిన్నారెడ్డిని చూపించిన రాహుల్ గాంధీ, ఢిల్లీకి వెళ్లిన తర్వాత 40రోజుల కిందట వచ్చిన అభ్యర్థికి కాం గ్రెస్ బీ ఫాం ఇచ్చి దశాబ్దాలుగా సేవ చేసిన చిన్నారెడ్డినే కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఇంతటి మోసాలకు పాల్పడుతున్న కాం గ్రెస్ ఆరు గ్యారెంటీలను ఎందుకు మోసం చేయరని మంత్రి ప్రశ్నించారు. ఉన్నత విద్యావంతులకు నిలయమైన వనపర్తిలో కాంగ్రెస్ అభ్యర్థి ఇంటర్ వరకు విద్యాభ్యా సం, 420కేసు పెండింగ్‌లో ఉందని తన అఫిడవిట్‌లో సూచించిన అంశాలను ఉన్నత విద్యావంతులు ఆలోచించాలని మంత్రి కోరారు.

**పథకాలే గెలిపిస్తాయి : రావుల**

ఎన్నికల్లో డబ్బులు పంచే వారికి కాకుండా అభివృద్ధి చేసిన వారికే ఓట్లు వేసి అండగా నిలబడాలని మాజీఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. వనపర్తిలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులే మళ్లీ నిరంజన్‌రెడ్డిని ఎన్నికల్లో గెలిపిస్తాయన్నారు. ఎన్నికల్లో గెలుపు బాధ్యతను ప్రజలు తీసుకుంటే, అభివృద్ధి బాధ్యతను నిరంజన్‌రెడ్డి తీసుకుంటాడన్నారు.

**పంటలు చూస్తే నిరంజన్‌రెడ్డి, తెలంగాణ గుర్తుకు రావాలి**

గోపాల్‌పేట, నవంబర్ 28 : కేసీఆర్ సర్కారు వచ్చాక తండాలు ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు కావడంతో అన్ని విధాలుగా అభివృద్ధి చెందాయని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మండలంలోని అముడాలకుంట, జింకల్‌బీడు తం డాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలు చూస్తే నిరంజన్‌రెడ్డి, తెలంగాణ గుర్తుకు రావాలన్నారు. నన్ను నమ్మండి ప్రేమ చూపండి మీకు రెండింతలు పనిచేసే బాధ్యత నాదన్నారు.

**అభివృద్ధి చేశా..మరో అవకాశమివ్వండి**

వనపర్తి, నవంబర్ 28 : నియోజకవర్గంలో రేపటి తరాల ఉజ్వల భవిష్యత్ కోసం అనేక విద్యాసంస్థలను, ఐటీ పరిశ్రమలను తీసుకొచ్చామని వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని శ్రీనివాసాపురంలో ప్రచారం, పట్టణ కేంద్రంలోని స్టార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన పట్టణ యువత ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి, నాయకులు రాష్ట్ర సహకారం సంఘం ప్రతినిధి తిరుమల మహేశ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు దేవర్ల నర్సింహాతో కలిసి మంగళవారం మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తనకు ఇచ్చిన ఒక్క పర్యాయంలోనే, మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా పెద్ద ఎత్తున నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దానన్నారు. శ్రీనివాసాపురంలో అడుగంటిన నీటి జలాల వృద్ధికోసం కుంటను లక్ష్మికుంటగా మార్చి సాగునీళ్లను నింపుకున్నామన్నారు. రానున్న రోజుల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నైపుణ్య శిక్షణ కేంద్రాలను నెలకొల్పుతామన్నారు. అనంతరం మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూమన ప్రాంతవాసి వ్యవసాయ మంత్రిగా నిరంజన్‌రెడ్డి కావడం మన ప్రాంతానికే కాక రాష్ట్రాన్నికే వ్యవసాయ రంగంలో ఏనలేని ప్రగతి సాధించారని పేర్కొన్నారు. ఇటువంటి నిరంజన్‌రెడ్డిని మరోసారి గెలుపించుకోవాల్సిన బాధ్యతమనందరిపై ఉందన్నారు.

**రిటైర్ట్ ఏఎస్పీ సర్వేశ్వర్‌రెడ్డి బీఆర్‌ఎస్‌లో చేరిక**

పట్టణ యువత ఆత్మీయ సమ్మేళనంలో రిటైర్ట్ ఏఎస్పీ సర్వేశ్వర్ రెడ్డి మంత్రి సమక్షంలో బీఆర్‌ఎస్ కండువా కప్పుకున్నారు. అలాగే పలువురు యువకులకు మంత్రి బీఆర్‌ఎస్ కండువాలు వేశారు. ఆయా కార్యక్రమాల్లో వనపర్తి ఎన్నికల సమ న్వయకర్త ప్రమోద్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ లక్ష్మయ్య, జెడ్పీటీసీ మంద భార్గవి, సర్పంచ్ ముడావత్ శంకర్‌నాయక్, ఎంపీటీసీ రత్నకుమారి, ఉపసర్పంచ్ అంజమ్మ, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు హనుమంత్‌నాయక్, జెన్‌కో రిటైర్డ్ ఎస్ఈ తిరుపతిరెడ్డి, నాయకులు సయ్యద్ ఇబ్రహీం, పురుషోత్తంరెడ్డి, కురుమూర్తి యాదవ్, డాక్టర్ భూపేశ్‌కుమార్, నాగమోని చెన్నరాములు, రమేశ్ గౌడ్, నందిమళ్ల అశోక్, రమే శ్, గౌస్, బాలపీరు, పుష్పక్, గిరి, చింటూ, కిట్టు, హేమంత్, సునీల్, వార్డు సభ్యులు లలిత, శంకర్, రత్తి, పద్మ, రవి, సౌందర్య, అలివేల నాయకులు కోటీశ్వర్‌రెడ్డి, సూర్యానాయక్, సేవ్యానాయక్, పాండునాయక్, భీమ్లానాయక్, శంకర్‌నాయక్, పురందాస్‌నాయక్, హర్యానాయక్, చంద్రూనాయక్ పాల్గొన్నారు.

## తాత కారు మనదే..

వనపర్తి పట్టణం మంగళవారం గులాబీమయంగా మారింది. ఎన్నికల ప్రచారంలో చివరి రోజు భాగంగా రాజీవ్‌చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారం వాహనంపై మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతుండగా అక్కడికి వచ్చిన చిన్నారి తన కారు బొమ్మను చూపిస్తూ జైతెలంగాణ.. కారు గుర్తుకే మన ఓటు అన్నాడు. అది గమనించిన మంత్రి బాబును ప్రచార రథంపై తీసుకొని ముద్దాడాడు. ఈదృశ్యాలను నమస్తే తెలంగాణ కెమెరాలో బంధించింది.

**-వనపర్తి ఫొటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ**

